ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి -4లో

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

బుధవారం 12, జూన్ 2024 | 8 పేజీలు

నేతలు ఎటువైపు?

పార్టీని అంటిపెట్టుకుని ఉండేది ఎవరు.. వీడేది ఎవరు..?

ఎన్నికల ఫలితాలు అందరి అంచనాలను తలకిందు లు చేశాయి. ఎవరికి వారు నేనంటే నేనే అధికారం లోకి వస్తామంటూ పందాలు కాసారు.. ప్రగల్బాలు పలికారు. వాటర్ లెక్కింపు తర్వాత వైకాపా నేతల భవిష్యత్తు అగమ్య గోచరంగా తయారైంది. లెక్కింపు తర్వాత నేతలు పార్టీని అంటూ పెట్టుకుని ఉండేవారు ఎవరు లేక పార్టీని వీడి ఇతర పార్టీలలోకి వెళతారా అన్న విషయంపై నగరవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : 2024 ఎన్నికల ఫలితాల తర్వాత పలువురు వైకాపా నేతలు అదే పార్టీలో ఉండటానికి చాలామంది సుముఖంగా లేరని పలువురు గుసగుసలాడుతున్నారు. మరికొందరు ఎన్ని కష్టాలు వచ్చినా పార్టీ వీడే ప్రసక్తే లేదని స్పష్టం చేస్తున్నారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఎన్ని ఇబ్బందులు ఉన్నా పార్టీని అంటిపెట్టుకొని ఉన్నారు. అయితే ఎన్నికల ఫలితాల తర్వాత రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అఖండ విజయం సాధించారు. తెలుగుదేశం కార్యకర్తలు అధికారంలోకి వచ్చామన్న ఆనందంలో ఉంటే వైసిపి క్యాడర్ మాత్రం ఓటమిని తట్టుకోలేకున్నారు. కడప లో ఎన్నడూ లేని విధంగా తెలుగుదేశం పార్టీ మాధవి రెడ్డి విజయం సాధించడం తెలుగుదేశం క్యాడర్లో ఉత్సాహాన్ని నింపింది. అధికారంలో వైసిపి 49 డివిజన్లో కార్పొరేటర్లు కోఆప్షన్ నంబర్లు మేయర్ ఇద్దరు

-2లో

శతకోటి ఆశలతో...

వేరుశనగ విత్తనం ప్రారంభం

విశాలాంధ్ర - తొండూరు: ఖరీఫ్ సీజన్ రానే వచ్చింది.. ప్రకృతి కూడా అనుకూలించింది.. సకాలంలో వర్షం కురిసింది.. ఇంకేముంది శతకోటి ఆశలు మదిలో నింపుకుని రైతన్నలు వేరుశనగ విత్తనం ప్రారంభించారు. ప్రభుత్వం కూడా ఇదివరకే ఖరీఫ్ సీజన్లో వేరుశనగ సాగు చేసుకునే రైతులకు 40 శాతం రాయితీపై విత్తన కాయల పంపిణీ ప్రక్రియ కూడా పూర్తి చేసింది. అదును పదును కలిసి రావడంతో వేరుశెనగ విత్తనం సాగించేందుకు రైతులు సమాయాత్తమయ్యారు. ప్రస్తుతం వేరుశనగ సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గింది. గతంలో పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 70 నుంచి 80 శాతం వరకు వేరుశనగ సాగించేవారు. ప్రస్తుత పరిస్థితులు చూస్తే కేవలం 10 నుంచి 20 శాతం మంది రైతులు మాత్రమే వేరుశనగ సాగు పట్ల మక్కువ చూపుతున్నట్లు తెలుస్తోంది. వేరుశనగ సాగుకు విపరీతంగా

-2లో

72వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

సమాజంలో అట్టడుగు వర్గాలకు అండగా నిలుస్తూ.. ప్రజాసమస్యలను తనదైన శైలిలో ప్రచురిస్తూ.. ముందుకు దూసుకెళ్తున్న విశాలాంధ్ర దినపత్రికకు, యాజమాన్యానికి, సిబ్బందికి, పాత్రికేయులుకు, 72వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ఇటువంటి వార్షికోత్సవాలు మరెన్నో జరుపుకోవాలని మనసారా కోరుకుంటూ..

యర్రగుంట్ల నగర పంచాయతీ అధికారులు, సిబ్బంది

కార్మికుల సమస్యలను.. ప్రభుత్వం పరిష్కరించాలి

ఏఐటియుసి ఆధ్వర్యంలో జరగబోయే జిల్లా క్లాసులను బద్వేలులో జయప్రదం చెయ్యండి -8లో

ప్రమాణస్వీకారోత్సవానికి తరలిన టీడీపీ నేతలు -2లో

'భూపేష్'తో ఎర్రగుంట్ల నాయకులు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జమ్మలమడుగు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డిని ఎర్రగుంట్ల తెలుగుదేశం పార్టీకి చెందిన కె.శ్రీనివాసులు రెడ్డి, వై.జయపురెడ్డి, గోపీ తదితరులు కలిశారు. కూటమి పక్షాన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా నేడు ప్రమాణస్వీకారం చేయనున్న నేపథ్యంలో మంగళవారం విజయవాడలో వీరు భూపేష్‌ను కలిశారు. అంతకుముందు వీరు జమ్మలమడుగు, కమలాపురం ఎమ్మెల్యేలు చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి, పుత్తా చైతన్యరెడ్డిని కూడా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

నేతలు ఎటువైపు?

(మొదటి పేజీ తరువాయి) డిప్యూటీ మేయర్లు ఉప ముఖ్యమంత్రి ఉన్నప్పటికీ ఎన్నికల్లో ఓటమి చవి చూశారు. ఇదిలా ఉంటే తెలుగుదేశం పార్టీ కడపలో విజయం వెనక వైసిపి క్యాడర్ ఉండి ఓట్లు వేయించారని పలువురు గుసగుసలాడుకుంటున్నారు. త్వరలో కొంతమంది క్యాడర్ వైసీపీని వీడి ఇతర పార్టీలలోకి వెళ్లేందుకు సిద్ధపడుతున్నట్టు తెలుస్తోంది. వైసిపి కడప నాయకత్వం కడప నగరాన్ని ఎంత సుందరీ కర్ణంగా అభివృద్ధి చేసినప్పటికీ తెలుగుదేశం పార్టీకి ప్రజలు మద్దతు ఇవ్వడం జీర్ణించుకోలేకున్నారు. కడప నగరం గతంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు నగర చుట్టుపక్కల బ్రిడ్జిలు పార్కులు వెలిశాయి. మళ్లీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత కడప నగరంలో రోడ్ల విస్తరణ జరిగి నగరంలోని పలు కూడళ్ళు సుందరీకరణ గా వెలిశాయని ఇంత అభివృద్ధి చేసినప్పటికీ కడప ప్రజలు తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టడంతో వైసిపి నాయకత్వం ఆందోళనలో పడింది.. వచ్చే ఐదేళ్ల వరకు వైకాపా లోనే ఉంటారా లేదా అనేది నగరంలో చర్చనీయాంశంగా మారింది.

..వేరుశనగ విత్తనం ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి) రావడంతో సాగుపట్ల మక్కువ చూపలేదని రైతులు వ్యాఖ్యానిస్తున్నారు. నేటి సమాజంలో వ్యవసాయం సాగిస్తున్న సగటు రైతు పశుసంపదను పోయాడు. కాడెద్దులు కూడా దొరకని పరిస్థితి నేడు ఎదురైంది. గతంలో పశుగ్రాసం కోసం వేరుశనగ సాగించే రైతులు నేడు ఆ పంటకు దూరం కావడం హృదయ విధారకరం. ఈ విధంగా వేరుశనగ సాగుకు ప్రత్యామ్నాయంగా పత్తి, ఉద్ది , కంది, పెసర, ఇనుము తది తర పంటల సాగుపై రైతులు దృష్టి సారించారు. కృష్ణా జలాలు అందుబాటులో ఉన్న కారణంగా ప్రతి రైతు నీటి వసతి పై ఆధారపడి వివిధ పంటలను సాగు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కూడా సాగునీటి పైనే ఆధారపడి వేరుశనగ చేపట్టనున్నట్లు రైతులు వెల్లడించారు. ఖరీఫ్ లో అడిగిన రైతన్నకు పకృతి అనుకూలించాలని చాలు కురవాలని అన్ని విధాల మేలు జరగాలని ఆశిద్దాం.

తిరుపతి ఎమ్మెల్యేకి మంత్రివర్గంలో చోటు కల్పించాలి

విశాలాంధ్ర రైల్వేకోడూరు: రాయలసీమ జిల్లాలలో బలిజ కులానికి చెందిన ఒకే ఒక ఎమ్మెల్యే అభ్యర్థి తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివా సులకు మంత్రివర్గంలో చోటు కల్పించాలని బలిజసేన నియోజక వర్గం అధ్యక్షులు సుంకర రవిచంద్ర, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎద్దల అనంతరాయలు, జిల్లా ప్రధాన కార్యదర్శి నీలి ఈశ్వరయ్య, నియోజకవర్గ ఉపాధ్యక్షులు రాజగోపాల్ తదితరులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ లను డిమాండ్ చేశారు.బలిజ సేన రాష్ట్ర అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణప్రసాద్ ఆదేశాల మేరకు మంగళవారం కోడూరు టౌన్ లోని బలిజసేన ప్రధాన కార్యాలయం లో పాత్రికేయు ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి వర్గంలో బలిజ కులానికి చెందిన తిరుపతి ఎమ్మెల్యే కి మంత్రి పదవి కల్పించి న్యాయం చేయాలని కోరారు.కూటమిని బలోపేతం చేస్తామన్నారు.

ప్రమాణస్వీకారోత్సవానికి తరలిన టీడీపీ నేతలు

విశాలాంధ్ర- సిద్దవటం : రాష్ట్ర అభివృద్ధి నేత నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం సందర్భంగా సిద్దవటం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ దారపునేని దశరథ నాయుడు ఆధ్వర్యంలో మంగళ వారం సిద్దవటం నుండి తరలి వెళ్లారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నరసింహారెడ్డి మాజీ మండల కన్వీనర్ మామిడి సుబ్బారెడ్డి నిత్య పూజ కోన మాజీ చైర్మన్ జె రాజేంద్ర ప్రసాద్ మాచుపల్లి సర్పంచ్ ప్రతినిధి మల్లు విజయ భాస్కర్ రెడ్డి లింగంపల్లి సర్పంచ్ ప్రతినిధి వెంకటే శ్వర్లు నియోజకవర్గ ముస్లిం మైనారిటీ అధ్యక్షులు డాక్టర్ వీరభద్రుడు పార్టీ సీనియర్ నేత శంకర్ రెడ్డి జంగాలపల్లె మాజీ సర్పంచ్ సుబ్బారెడ్డి,మల్లు కృష్ణారెడ్డి శేఖర్ రెడ్డి, పిచ్చిరెడ్డి తదితరులు తరలి వెళ్లారు ఈ సందర్భంగా తెదేపా మండల అధ్యక్షులు మోహన్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా జగన్మో హన్ రెడ్డి వైకాపా ప్రభుత్వంలో పరిపాలనలో రాష్ట్రా నికి ఏమి అభివృద్ధి చేశారో బహిరంగంగా రాష్ట్ర ప్రజలకు తెలియజేయాలని మా నాయకుడు చంద్ర బాబు ప్రమాణ స్వీకారం కాకముందే అధికారులకు ఆదేశించి అభివృద్ధిపై అమరావతిలో చేస్తున్న పనులు ఒక్కసారి వచ్చి చూడాలని రాష్ట్రాన్ని అభివృద్ధి చేయక కక్ష సాధింపులు తప్ప మీకు మీ ప్రభుత్వంలో ఏమి చేయలేదని ఆయన మండిపడ్డారు మరో 6 నెలల్లో అభివృద్ధి ఏమిటో మా కూటమి ప్రభుత్వంలో చేసి చూపెడతామని జరిగిన ఎలక్షన్ లో మీ వైకాపా పార్టీకి 11 అసెంబ్లీ సీట్లు ప్రజలు ఇచ్చారని మరో ఐదు సంవత్సరాల్లో జరగబోయే ఎలక్షన్లో డిపాజిట్ కూడా రాదని ఆయన అన్నారు వైకాపా ప్రభుత్వంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ప్రజా వేదిక కూల్చడం, పేదల కడుపు కొట్టే విధంగా అన్నా క్యాంటీన్లు తీసివేయడం మీ అరాచక పాలన అని రాష్ట్రంలో అమరావతి రైతులు, కళ్ళల్లో ఆనందం ఏర్పడిందని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి తప్ప ఇంకొకటి లేదని తెలియజేశారు.

ప్రజల యాప్ డేటాపై సిబ్బందికి అవగాహన

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం జిల్లా మెడికల్ ప్రోగ్రాం(డిపియంఓ) ఆఫీసర్ శశిభూషణ్ రెడ్డి, జిల్లా సంచాలకులు అధికారి రమేష్ రెడ్డితో కలిసి బ్రహ్మంగారి మఠం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి అనంతరం ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలకు సిబ్బందికి ప్రజల ఆరోగ్య సమస్యలపై డేటాను యాప్‌లను ఎప్పటికప్పుడూ ఆన్‌లైన్ డేటా చేయాలని వారికి సూచించారు. ఈ ఆశ డేటా యాప్ తప్పనిసరి చేయాలని ఏఎన్ ఎం యాప్ డయల్ యాప్ శిశు మరణాలు డేటాలను ఖచ్చితంగా ఆన్‌లైన్ డేటా పూర్తి చేయాలని ప్రతి ఆశ కార్యకర్తలు ఎప్పటికప్పుడు యాప్ పూర్తి చేయాలని వారికి అవగాహన కల్పించారు. ప్రతి సబ్ సెంటర్ పరిధిలో ఉన్న సంబంధించిన సూపర్‌వైజర్లు డేటా ఏఎన్ఎం దగ్గర ఆశా కార్యకర్తల దగ్గర తీసుకొని డేటా ఉంచాలన్నారు. వివిధ రకాల డేటాను ఎప్పుడైనా జిల్లా అధికారులు అడిగితే సమాచారం ఇచ్చేందుకు సిద్ధంగా ఉండాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్య అధికారి సంపత్ కుమార్, సూపర్‌వైజర్ పుష్పరాజ్, ఆశా సూపర్‌వైజర్ రమణమ్మ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, హెల్త్ సిబ్బంది మాధవనాయుడు, వెంకటేశ్వర్లు, రక్తపరీక్ష అధికారి రమణకుమార్‌లు పాల్గొన్నారు.

బాడీ బిల్డింగ్ క్రీడాభివృద్ధికి కృషి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వైయస్సార్ జిల్లా కడప లోని బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కార్యాలమును నేడు గోల్డెన్ ఇండియన్ బాడీ బిల్డింగ్ ఫెడరేషన్ అధ్యక్షులు వై ప్రవీణ్ గారు సందర్శించడం జరిగినది జాతీయ అధ్యక్షులు అయిన తర్వాత మొదటిసారి ఈరోజు 11/6/2024 మంగళ వారం ఉదయం 10 గంటలకు సుబ్బిరెడ్డి కాలేజ్ దగ్గర ఉన్న కడపలోని బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అసోసియేషన్ కార్యాల యాన్ని సందర్శించడం జరిగింది ఆయనను బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వారు ఘనంగా స్వాగతాన్ని పలికి కేక్ కటింగ్ మరియు సన్మానించడం జరిగినది ఈ సందర్భంగా ప్రవీణ్ గారు మాట్లాడుతూ భవిష్యత్తులో జరగబోవు .పాల కొల్లు. .కావలి. లో రాష్ట్రస్థాయి బాడీ బిల్డింగ్ పోటీల కు తన వంతు సహాయ సహకారాలు అందిస్తా నని మరియు ఈ సంవత్సరం ఒక క్రీడా పోటీల క్యాలెండర్ నీ కూడా త్వరలో తయారు చేయాలని రాష్ట్ర అసోసియేషన్ కి సూచించారు వచ్చే నెల నుండి ప్రతి జిల్లాలో సందర్శించి ఆ యొక్క జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ల అభివృద్ధి కీ కూడా తోడ్పడుతానని తెలియజేశారు ఇంకా ఏ జిల్లా వారైనా సరే బాడీ బిల్డింగ్ పోటీలు నిర్వహించాలనుకున్న వారు తనకు సంప్రదిస్తే తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ చైర్మన్ ఈ .వై కుమార్ ప్రధాన కార్యదర్శి ఎస్.యునుస్ భాష మరియు ఈ.సీ మెంబర్లు ఉదయ్. రమణ. రాజా పాండే మరియు సీనియర్ బాడీబిల్డర్లు పాల్గొనడం జరిగినది.

యదేచ్ఛగా ఇసుక రవాణా

విశాలాంధ్ర- సిద్దవటం : సిద్దవటం మండలం టక్కోలు గ్రామపంచాయతీ దేగల వారి పల్లి పెన్నా నది నుండి పట్టపగలే బరితెగించి యదేచ్ఛగా ఇసుక రవాణా జరుగుతున్న గ్రామ సచివాలయంలో ఉన్న అన్ని శాఖల సిబ్బంది ఉన్న ఉత్సవ విగ్రహాలుగా మిగిలిపోయారు. స్థానిక విఆర్ఓ నిర్లక్ష్యం వల్ల అక్రమ ఇసుక రవాణా జరుగుతున్నట్లు స్థానికులు మండిపడు తున్నారు. మండల తాసీల్దార్ మురాద్వావలీ వివరణ కోరగా మా సిబ్బందిని వెంటనే ఇసుక రవాణా జరుగుతున్న ప్రదేశాలకు పంపించి నిలుపుదల చేస్తామని ఆయన అన్నారు. స్థానిక విఆర్ఓ చంద్ర నిర్లక్ష్యం వల్ల చెలరేగిపోతున్న ఇసుక మాఫియా దారులు ఇప్పటికైనా కూడా వీఆర్వో మౌనం వీడి ఇసుక అక్రమ రవాణా అరికట్టాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

పెన్నానదిలో గుర్తుతెలియని మహిళా మృతదేహం

విశాలాంధ్ర- సిద్దవటం : సిద్దవటం మేజర్ గ్రామపంచాయతీ దిగువపేట ఆకుల వీధి పెన్నా నదిలో గుర్తు తెలియని మహిళా మృత దేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఇటీవలే పెన్నా నదికి వరద నీరు రావడంతో వరద నీటికి ఎగువ ప్రాంతం నుండి వచ్చి ఉంటుందని స్థానికులు తెలియజేశారు. వివరాలు తెలియాల్సి ఉంది.

వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని వైఎంఆర్ కాలనీలో నివాసం ఉంటున్న కాటం సుబ్బారావు అనే వ్యక్తి విజయ వాడలోని కృష్ణ బ్యారేజ్ నందు దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. నిన్న జరిగిన ఎన్నికల్లో కౌంటింగ్ పూర్తి అయ్యాక ప్రొద్దుటూరు నుంచి కనిపించకుండా పరారైనట్లు సమాచారం. ఎన్నికల సందర్భంగా కోట్ల రూపాయలు అప్పులు తెచ్చి పరారైనట్లు తెలుస్తోంది. కాగా ఆయన మంగళవారం ఆత్మహత్య చేసుకున్నాడు. ఈయన మున్సిపాలిటీలో సబ్ కాంట్రాక్టర్‌గా పనులు చేసేవాడు. తన ఆత్మహత్యకు కారణాలు సూసైడ్ నోట్‌లో రాసినట్లు సమాచారం. ప్రొద్దుటూరుకు చెందిన ప్రముఖుల పేర్లు తన సూసైడ్ లెటర్‌లో రాసి ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం

నల్లపురెడ్డిపల్లెలో మలేరియా మాసోత్సవం

విశాలాంధ్ర - పులివెందుల: పులివెందుల మండలం నల్లపురెడ్డిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం మలేరియా మాసోత్సవం నిర్వహించడమైనది. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్: బాలాజీ మాట్లాడుతూ దోమ పుట్టుకను నివారించాలని, దోమ కాటు ద్వారా మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, ఫైలేరియా, మెదడువాపు వంటి ప్రమాదకరమైన వ్యాధులు సంక్రమించే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా దోమల వ్యాప్తిని నివారిస్తే వ్యాధులకు దూరంగా ఉండవచ్చు అన్నారు. దోమల నివారణకు ప్రతి శుక్రవారము డ్రై డే ఫ్రైడేగా నిర్ధారించి వైద్య ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ఇంటి పరిసరాల్లో ఉన్న చెత్త చెదరాలను తొలగింపజేయడంతో పాటు మొక్కలు, నీటి కుండీలు, రుబ్బు రోళ్ల లో ఉన్న నీటిని నిల్వలను తొలగింపచేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నా రు. దోమ వ్యాప్తి నివారణలో భాగంగా కదలిక లేని నీటి నిల్వలపై దోమలు గుడ్లు పెట్టి 8 నుండి 10 రోజుల లోపు దోమగా రూపాంతరం చెందుతుందని ప్రజలకూ వివరిస్తున్నామని బాలాజీ అన్నారు. ఈ కార్యక్రమములో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య, సూపర్ వైజర్ జగదీష్ ల్యాబ్ టెక్నీషియన్ నరేష్ ఆరోగ్య కార్యకర్తలు. ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇందిరమ్మ విగ్రహానికి కొత్త శోభ

విశాలాంధ్ర- మదనపల్లి : బెంగళూరు బస్టాండ్ కూడలి లో మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ విగ్రహానికి కొత్త శోభ వచ్చింది. మదనపల్లె నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నేత రెడ్డి సాహెబ్ విగ్రహానికి పెయింటింగ్స్ వేయించి కొత్త హంగులతో తీర్చి దిద్దారు. మంగళవారం ఇందిరమ్మ విగ్రహానికి గజమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ బీజేపీకి కళ్లెం వేసి భారతదేశాన్ని, భారత రాజ్యాంగాన్ని కాపాడారని కొనియా డారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేసే వరకు ప్రతిక్షణం పోరాడుతూ ప్రజల తోనే ఉంటామని స్పష్టం చేశారు. నేడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న చంద్రబాబునాయుడు కి, పవన్ కళ్యాణ్ మరియు మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా కు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు ఎస్ కె బాషా, మీనాకుమారి, మహబూబ్ పీర్, ఈశ్వరమ్మ, అల్లా బక్షు, ఖాసీం వల్లి అర్షద్ తదితరులు పాల్గొన్నారు.

మిజోరాం యూనివర్సిటీలో

ఇంటర్న్ షిప్‌కు మిట్స్ విద్యార్థుల ఎంపిక



విశాలాంధ్ర- మదనపల్లి : మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ లో నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (డేటాసైన్స్)లో మూడవ సంవత్సరం చదువుతున్న 10 మంది విద్యార్థులు మిజోరం యూనివర్సిటీ (సెంట్రల్ యూనివర్సిటీ)లో 30 రోజుల ఇంటర్న్‌షిప్ ఎంపిక అయినట్లు కలశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ తెలిపారు. యోగేంద్ర రంగా, బి.సుమంత్ కుమార్ రెడ్డి, ఎన్.పూజిత,మాధవరావు పుచ్చకట్ల, ఏం. భవిత, ఎం.ఇంద్ర కుమార్, జి.బిందుశ్రీ, పి. యాసిన్ ఖాన్ని, పి. రుబీనా మరియు కె. రెడ్డి ప్రసాద్ లు ఈ ఇంటర్న్షిప్ లో ఉన్నట్లు ఆయన చెప్పారు. ఈ ఇంటర్న్‌షిప్ సమయంలో, విద్యార్థులు డేటా సైన్స్ డొమైన్‌లో రియల్ టైమ్ ప్రాజెక్ట్‌లో పని చేస్తారని ఆయన అన్నారు. ఈ విద్యార్థులు నెల రోజుల పాటు ఈ ఇంటర్న్షిప్ లో పాల్గొంటారని ఆయన అన్నారు. యుఎంపిక అయిన విద్యార్థులను కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి మరియు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ కుసుమ మరియు అధ్యాపకులు అభినందనలు తెలియజేసారు.

మున్సిపల్ కార్మికులకు రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-మదనపల్లి : జూలై 24,25,26 తారీఖుల్లో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ. రాష్ట్ర స్థాయి శిక్షణా తరగతులు హార్స్ లీ హిల్స్ నందు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బరాయుడు నేడు మదనపల్లి ఎస్టీయూ భవన్లో కరపత్రాలను ఆవిష్కరించి తెలిపారు. ఈ సందర్భంగా సుబ్బరాయుడు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేయబడ్డ 500 మంది మున్సిపల్ వర్కర్స్ ప్రతినిధులు ఈ వైజ్ఞానిక శిక్షణా తరగతులకు హాజరౌతారన్నారు. ఈ శిక్షణా తరగతులు కార్మిక చట్టాలపై అవగాహన కల్పించి భవిష్యత్ ఉద్యమాలకు వేదికౌతాయన్నారు. ఈ శిక్షణా తరగతులు బోధించడానికి కార్మిక వర్గంలో నిష్ణాతులైన అధ్యాపకులు హాజరౌతారని తెలిపారు. ఈ కరపత్రాల విడుదల కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబ,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వర్రి సురేష్ కుమార్ ఏ ఐ టి యు సి నాయకులు ముబారక్,మస్తాన్, మదనపల్లి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి నాగరాజు, పృధ్వీరాజ్, వాసు, లోకేష్, నాగరాజు, ఓబులేష్, శంకర ప్రసాద్, ఉమారాణి, భాగ్యమ్మ, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

ఎంజెఆర్ కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో

మెగా జాబ్ మేళాకు విశేష స్పందన

విశాలాంధ్ర- పీలేరు : పీలేరు పట్టణం లోని ఎం జ్ ర్ కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో జరిగిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన వచ్చినట్లు కళాశాల చైర్మన్ ఎంపి అవినాష్ కుమార్ రెడ్డి తెలియజేసారు. ఈ మేజ్ జాబ్ మేళ నందు సుమారు 50 కి పైగా కంపనీ లు మరియు 985 కి పైగా విద్యార్థిని విద్యార్థులు హాజరైనట్టు కళాశాల చైర్మన్ తెలియజేసారు. ఈ ఒక్క మెగా జాబ్ మేళ మేజిక్ బస్సు ఫౌండేషన్ ఇండియా వారి సౌజన్యం తో నిర్వహించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ %ణతీ% ఎన్ సుధాకర్ రెడ్డి తెలియజేస్తూ ఈ యొక్క జాబ్ మేళ కి బి. టెక్, ఎం టెక్, డిప్లొమా అన్ని డిగ్రీ కోర్స్ లు మరియు ఇంటర్మీడియట్ ఉతీర్ణులయినట్టువంటి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నట్టు తెలియజేసారు. ఈ యొక్క మెగ జాబ్ మేళ కు ప్రముఖ కంపనీలు అయినటువంటి టెక్ మహీంద్రా, ట్రైన్ ఇన్ఫోర్మషన్స్, జి ఎస్ ఎస్ గ్లోబల్, 24/7 ఏ ఐ, రోబోట్-ఈ డి, సౌథర్లాండ్, టీం లీజ్ , ఈ ఓ ఎస్ గ్లోబ్, క్యూస్ కార్ప్ , అపోలో, ఫ్యూషన్ సి ఎక్స్ యంగ్ మైండ్స్, గ్రీన్ బ్లిస్ , కాలిబర్ హెచ్ ఆర్ , ఎయిర్టెల్ మరియు మొదలైన కంపనీలు వచ్చినట్లు ప్రాంగణ ఎంపికల అధికారి సందీప్ రెడ్డి తెలియజేసారు. అలాగే ఈ యొక్క జాబ్ మేళ నుండి 398 మంది ఎంపిక అయినట్టు తెలియజేసారు. ఎంపికైన విద్యార్థిని విద్యార్థులకి సుమారు 5. 50 లక్షల వరకు వార్షిక వేతనాన్ని అందిస్తున్నట్టు మేజిక్ బస్సు ఫౌండేషన్ ఇండియా ప్రతినిధి వెంకట్ తెలియజేసారు. కళాశాల చైర్మన్ శ్రీ ఎం పి అవినాష్ కుమార్ రెడ్డి ఎంపికైన విద్యార్థిని విద్యార్థులతో మాట్లాడుతూ మా కళాశాల నుండి ఉద్యోగ అవకాశాలు పొందినటువంటి విద్యార్థిని విద్యార్థులకు హార్దిక శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యతులో మరింత ముందుకు సాగాలని ఈ సందర్భంగా తెలియజేసారు.

శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల

ఎంబీఏ విద్యార్థుల విజయకేతనం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల ద్వితీయ సంవత్సరం నాలుగవ సెమిస్టర్ ఎంబీఏ విద్యార్థినీ విద్యార్థులు, యూనివర్సిటీ విడుదల చేసిన ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనపరిచి యూనివర్సిటీ స్థాయిలో అత్యధిక ఉత్తీర్ణత సాధించారని శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ షేక్ మాసుక్ 89.25%తో మొదటి ర్యాంకు ఎస్. నజీఫ 87.5%తో రెండవ ర్యాంకు మరియు కప్షాల్ గౌసియా 87%తో మూడవ ర్యాంకు సాధించి యూనివర్సిటీ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచారని తెలియజేశారు .ప్రతిభ కనపరిచిన విద్యార్థినీ విద్యార్థులను మరియు ఫలితాల సాధనలో భాగమైన అధ్యాపకులను అభినందిస్తూ ,ప్రతి ఒక్కరికి ఉద్యోగ ఉపాధి భరోసా కల్పించడానికి మౌలిక వసతులు కల్పిస్తున్నామని వివరించారు. వీరిని ఆదర్శంగా తీసుకుని మిగిలిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని దిశానిర్దేశం చేశారు. ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని అంకితభావంతో కృషి చేయాలని, క్రమశిక్షణతో ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని సూచించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ, ఎంబీఏ విభాగాధిపతి కొత్తపల్లి ఇంతియాజ్ వివిధ విభాగాల అధిపతులు మరియు అధ్యాపకులు అభినందించారు.

ఏపీ ఈఏపసెట్ ఫలితాలలో రాయచోటి విద్యార్థి సత్తా

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి పట్టణంలోని పశుసంవర్ధన శాఖలో సహాయ సంచాలకులుగా పనిచేస్తున్న లోకేష్ కుమారుడు వల్లంకొండు ఓం సాయి తరుణ్ మంగళవారం విడుదలైన ఏపీ ఈఏపసెట్ ఫలితాలలో 45 ర్యాంకు సాధించినట్టు తెలిపారు. అదేవిధంగా నీట్ పరీక్షలో 695 మార్కులతో ఆల్ ఇండియాలో 3127 ర్యాంకు సాధించినట్లు లోకేష్ తెలిపారు. తెలంగాణలో ఈఏపసెటల లో 23వ ర్యాంకు సాధించిన ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బంధుమిత్రులు స్నేహితులు శు భాకాంక్షలు తెలియజేశారు.

నీట్ పరీక్ష ఫలితాలపై విచారణ చేపట్టాలి

విశాలాంధ్ర-రాయచోటి: నీట్ పరీక్ష 2024 ఫలితాలు నీట్ పరీక్ష నిర్వహణపై విద్యార్థులు తల్లిదండ్రులు నుండి అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నందున నీట్ పరీక్ష నిర్వహణ తీరుపై సమగ్ర విచారణ నిర్వహించి విద్యార్థు లందరికీ న్యాయం చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) అన్నమయ్య జిల్లా కార్యదర్శి నరసింహ సర్వేపల్లి ఒక్క ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నరసింహ సర్వేపల్లి మాట్లాడుతూ 2024 నీట్ పరీక్షల నిర్వహణ బాధ్యత చేపట్టిన ఎన్టిఏ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) వ్యవహ రించిన తీరుపై దేశవ్యాప్తంగా అనేక అనుమానాలు అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నందున ఎన్టిఏ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) పారదర్శకత పరీక్ష నిర్వహణపై ప్రత్యేక దర్యాప్తు సంస్థలతో సమగ్ర న్యాయ విచారణ జరిపిం చాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష ఫలితాలలో ఒకే పరీక్ష కేంద్రం గల ఒకే సీరియల్ నెంబర్లతో కూడి ఉన్న విద్యార్థులకు ర్యాంకులు రావడం ఎలా సాధ్యమైందని ప్రశ్నించారు. లక్షలాది మంది విద్యార్థులు దీనిపై తీవ్రమైన అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న ఎందుకు ప్రభుత్వం స్పందించడం లేదు అన్నారు. పరీక్షల ఫలితాలపై అనేక గందరగోళాలు అనుమానాలు అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నందున పూర్తిస్థాయిలో సమగ్ర విచారణ నిర్వహించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.

గాలివీటి అమ్మ వారికి పట్టు వస్త్రాలు సమర్పణ

విశాలాంధ్ర-గాలివీడు: మండల కేంద్రంలోని కుషావతి నదీ తీరాన వెలసిన శ్రీ గాలివీటి గంగమ్మకు వీరబల్లి వాస్తవ్యులు గాలివీటీ కుటుంబీకులు పట్టు వస్త్రాలు, పులివాహనం,ఉత్సవ గొడుగును మంగళవారం సాయం త్రం సమర్పించారు.ప్రతీ సంవత్సరం సాంప్రదాయ బద్ధం గా గాలివీటి గంగమ్మ జాతర సందర్భంగా పట్టు వస్త్రాలు సమర్పించడం ఆనవాయితీ వస్తోందన్నారు. ఈ సందర్భం గా గాలివీటి విశ్వనాథ రెడ్డి కుటుంబ సభ్యులు గేటు దగ్గర నుంచి గ్రామోత్సవం నిర్వహిస్తూ అమ్మవారి ఆలయం వరకు చేరుకుని గంగమ్మకు పట్టు వస్త్రాలు సమర్పిం చా రు. జాతర ఈనెల 17,18 తేదీలలో జరగనున్నది.

అమరావతిలో ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్‌ని కలిసిన ఎం.నాగేశ్వర్ రెడ్డి

విశాలాంధ్ర - కడప: మంగళ వారం అమ రావతి లో మైదుకూ రు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యా దవ్ తో తెలుగుదేశం నా యకులు శెట్టివారి పల్లి శంకర్ రెడ్డి.. బి.మఠం మండలంలోని టీడీపీ సీని యర్ నాయకులు మన్యం నాగేశ్వర రెడ్డి, ఉప్పుగుంటపల్లి మురళి ఉన్నారు.

అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు

విశాలాంధ్ర- అట్లూరు: ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ నేడు 12వ తేదీన నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్న నారా చంద్రబాబు నాయుడు కు ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి, ఎంపీపీ ఇంచార్జ్ పోతిరెడ్డి. రెడ్డయ్య, ప్రముఖ క్రియాశీల నాయకులు అరవ శ్రీనివాసులు రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు నందగో పాల్ రెడ్డి లు కూటమితెలుగుదేశం పార్టీ కి చెందిన నూతన మంత్రులకు కేంద్ర మంత్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగావిశాలాంధ్ర విలేకరితో ఫోన్లో మాట్లాడుతూతెలుగుదేశం పార్టీ ,జనసేన, బిజెపి కూటమి అధిక మెజార్టీతో ప్రజలు విజ్ఞతతో ఆలోచించి గెలిపించడం హర్షనీయమన్నారు. గత ఐదు సంవత్సరా లుగా పడకేసిన అభివృద్ధిని జెట్ స్పీడ్ తో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,పవన్ కళ్యాణ్ ,బిజెపి కూటమి తో దూసుకెళుతుందన్నారు. దేశంలో ఆంధ్ర రాష్ట్రం అభి వృద్ధి ప్రథమ స్థానంలో నిలవబోతుందని జోస్యం చెప్పా రు. అనంతరం నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణం స్వీకారం చేయబోతున్న నారా చంద్రబాబు నాయుడు గారికి మంత్రులకు అభినందనలు శుభాభినందనలు,శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి రుషికేశవ, పొత్తపి నరసింహ, పెంచలయ్య,బోవిళ్ళ అబ్బిరెడ్డి గారి నరసింహారెడ్డి, బోవిళ్ళ నర్సారెడ్డి, కొల్లు వెంకటసుబ్బారెడ్డి, ఉపతి. సుబ్బారెడ్డి,ఈశ్వర్ రెడ్డి, కాసల టైలర్ ఐవరయ్య, యూత్ నాయకులు బాలకృష్ణ ,నరసింహ, ఈ రిగోపాలయ్య, రవి, చిన్నతదితర నాయకులు పాల్గొన్నారు.

భక్తుల కోర్కెలు తీర్చే శ్రీ నాగారపమ్మ తల్లి

విశాలాంధ్ర -సుండుపల్లె: అడిగిన వెంటనే భక్తుల కోర్కెలు తీర్చే నాగార్పమ్మ తల్లి పిల్లల్ని ఆడవాళ్లకు బిడ్డలను ప్రసాదించే శక్తిగల అమ్మగా పేరుంది దశాబ్దాల కాలంనాటి చరిత్ర కలిగిన నాగార్పమ్మ చరిత్ర చూస్తే మండల పరిధిలోని పెదితనేని కాలువ పంచాయతీ బండకాడ ఈడిగ పల్లె గ్రామంలో బాహుదా నదీ పరీవాహ ప్రాంతమైన సమీపంలో వెలసి ఉన్న శ్రీ నాగార్పమ్మ తల్లి మహిమలు సత్యం జిల్లాకే తలమానికం భక్తుల పాలిట కొంగు బంగారమై పూజలందుకుంటుంది తిరునాళ్ల మహోత్సవంలో భాగంగా మూడు రోజుల పాటు పూజలందుకొని 15 తేది శనివారం ప్రత్యేక పూజలతో పాటు కుంకుమార్చన హెరీమాలు నిర్వహిస్తారు అలాగే 16 ఆదివారం ఉదయం ప్రత్యేక పూజలతో పాటు పుట్టను అలకరించి పుట్టనుంచి పుట్టమన్ను బంగారం తెచ్చి అమ్మవారికి సమర్పిస్తారు.17 సోమవారం ఉదయం నుండి ప్రత్యేక పూజలు హెూమాలు అభిషేకాలు రాత్రికి గావు పట్టే కార్యక్రమంతో పాటు రాత్రికి రంగురంగులవిద్యుద్దీపాలంకరణలతో మొక్కుబడుల వారు చాందిని బదులు కట్టి మొక్కులు తీర్చుకుంటారు.ఈ జాతరకు ఎక్కువ శాతం ప్రజలు హాజరు అవుతుండటంతో ప్రత్యేక జిల్లా పోలీసు యంత్రాంగం పోలీసు బలగాలు బందో బస్తును ఏర్పాటు చేసి ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై పాటు సీఐ, డిఎస్పీ పలువురు ఎస్సైలు పోలీస్ సిబ్బంది అధిక సంఖ్య లో పర్యవేక్షిస్తారు.శ్రీ నాగారపమ్మ చరిత్ర పరిశీలిస్తే సుమారు 160 సంవత్సరాల చరిత్ర కలిగిన నాగారపమ్మ ...రైల్వేకోడూ రు నియోజకవర్గం చిట్వేలి సమీపంలోని నాగారం నుంచి కొందరు దొంగలు నాగారపమ్మ శిల్పాన్ని స్తోం గెలిచి ఎల్ ఎత్తు వెళ్తుండగా పింఛా నది ఒడ్డుకు రాగానే చీకటి పడటంతో రాత్రి అక్కడే ఆగారు ఉదయం నది దాటుతుండగా నాగారపమ్మ శిలా విగ్రహం నదిలో పడిపోవడంతో ఎంత వెతికినా ఫలితం లేకపోవ డంతో దుండగులు వెళ్లిపోయారని బాహుదా కు సమీపంలో ఉన్న ప్రతిలేని కాలువ పంచాయతీలోని బండకాడ పిడికి పల్లెకు చెందిన కొందరు రజకులు బట్టలు ఉతికేందుకు నదిలోకి వెళ్లినప్పుడు వారికి నాగారపమ్మ సెలా విగ్రహం దొరికిందని వారు దానిని తీసుకుని వచ్చి బండకాడ ఈడిగపల్లెకు దక్షిణ భాగాన ప్రతిష్ఠించి చిన్న గుడిగా నిర్మించుకున్నారు. అప్పటి నుండి ప్రతి గురు ఆదివారాల్లో అక్కడ ప్రత్యేక పూజలు జరుగు తుండటం ఆనవాయి తీగా మారిపోయింది ప్రతి ఏటా ఏరువాక పౌర్ణమికి నాగారపమ్మ తిరునాలను ఉంటారు జరిపిస్తూ అయితే ప్రత్యేకంగా నాగార్పమ్మ తల్లి తిరునాళ్ల మహెూ త్సవాలు భారీ ఎత్తున ఏర్పాట్లు చేసారు తిరునాళ్లలో భాగంగా మండల కేంద్రంలోని పురవీధుల్లో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి అమ్మవారికి అభిషేకాలు కుంకుమార్చన రాత్రి ఎనిమిది గంటలకు ఉపవాసం చెల్లించుట భక్తులకు అన్నదాన కార్యక్రమం తొమ్మిది వ తేదీన ఉదయం పుట్టకు పూజలు చేయడం పుట్ట బంగారం తేవడం రాత్రికి జాగరణ ప్రత్యేక పూజలు పొంగుబాళ్ళు పెట్టి పూజలు చేయటం,రంగురంగుల విద్యుద్దీపాలంకరణలతో శాంతిని పండ్లను కట్టి మొక్కులు తీర్చుకుంటుంటారు అని నిర్వాహకులు తెలిపారు అయితే ఈ జాతర జిల్లాకే తలమానికమని చెప్పవచ్చు ఏకంగా ఆర్టీసీవారు డిపోను తిరుణాల సమీపంలో ఏర్పాటు చేసి ప్రజలను తరలిస్తూ ఉంటారు లక్షల మంది హాజరై అమ్మవారిని దర్శించుకుంటారు. ఎప్పటికప్పుడు ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా చూస్తుంటారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరగడానికి రాష్ట్రోపాధ్యాయ సంఘం కార్యకర్తలు కృషి చేయాలని జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఇలియాస్ భాష సంగమేశ్వర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అలాగే కొలువుదీరనున్న నూతన ప్రభుత్వం విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అందులో భాగంగా రాష్ట్రోపాధ్యాయ సంఘ పక్షాన నూతన ప్రభుత్వ పెద్దలను కలిసి విద్యారంగ సంస్కరణలపై త్వరలో ప్రాతినిధ్యం చేస్తామని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు కడప ఎస్టియు భవన్ నందు మాట్లాడుతూ! ప్రాథమిక పాఠశాలల బలోపేతానికి గత ప్రభుత్వం జారీ చేసిన 117 జీవో రద్దు చేయాలని. 50 మంది విద్యార్థులు ఉన్న ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఎల్ఎఫ్ఎల్ పోస్ట్ ను అదనంగా కేటాయించాలని. విద్యార్థుల సంఖ్య తో నిమిత్తం లేకుండా ప్రతి ఉన్నత పాఠశాలకు గ్రేడ్-బి2 ప్రధానోపాధ్యాయుని పోస్టు మరియు వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులు మంజూరు చేయాలని, రాష్ట్రంలోని ప్రతి అప్పర్ ప్రైమరీ పాఠశాలకు ఒక వ్యాయామ ఉపాధ్యాయ పోస్టును కేటాయించాలని ఉన్నత పాఠశాలలందు తెలుగు మాధ్యమాన్ని పునరుద్ధరించాలని, ఉన్నత పాఠశాలలో నాణ్యమైన బోధనకై వారానికి 30 నుంచి 32 పీరియడ్లు ఉపాధ్యాయుల కు కేటాయించేలా చూడాలని, ఉన్నత పాఠశాలలందు 1:40 రేషియోలో స్కూల్ అసిస్టెంట్ పోస్టులను కేటాయిం చాలని, ప్రాథమిక పాఠశాలల యందు 1:20 నిష్పత్తిలో ఎస్జీటీ పోస్టులను కేటాయించాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయబోతున్నట్లు తెలిపారు. అలాగే అన్ని రకాల బోధనేతర పనుల నుంచి ఉపాధ్యాయులను మినహాయించాలని, పాఠశాలలో జరిగే సివిల్ వర్క్స్ ను ఇంజనీరింగ్ విభాగానికి కేటాయించాలని విద్యా సంవత్సరం తొలి దశలోనే పాఠశాలలకు మెయిం టెనెన్స్ గ్రాంట్స్ మంజూరు చేయాలని వారు ఈ సందర్భం గా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. త్వరలోనే ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తున్నట్లు మెగా డీఎస్సీ వెలువడినట్లు వస్తున్న వార్తల పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు తద్వారా నిరుద్యోగులకు న్యాయం జరుగుతుందని బడుగు బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య అందుతుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కె.సురేష్ బాబు, రాష్ట్ర కౌన్సిలర్ చెన్నకేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాణస్వీకారానికి తరలివెల్లిన టీడీపీ శ్రేణులు

విశాలాంధ్ర-లింగాల : రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్ర బాబు నాయుడు బుధవారం అమరావతిలో ప్రమాణ స్వీకారం చేస్తుండటంతో తెదేపా శ్రేణులు మంగళవారం అమరావతికి తరలి వెళ్లారు.సింహాద్రి పురం తెదేపా నాయకుడు జోగి రెడ్డి,లింగాల తెదేపా మండల కన్వీనర్ విశ్వనాథ్ రెడ్డిల ఆధ్వర్యంలో బస్సుల్లో నాయకులు, కార్యకర్తలు ప్రమాణస్వీకారం కార్యక్రమంకు తరలివెళ్లారు.

ఎస్టీ కాలనీని సమస్యలను బత్యాల దృష్టికి తెచ్చిన గిరిజనులు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గంలోని పుల్లంపేట మండలం అనంత సముద్రం గ్రామపంచాయతీ పరిధిలోని బోటుమీదపల్లి ఎస్టీ కాలనీని 10 సంవత్సరాలుగా అధికారులు గాని, రాజకీయ నాయకులు గాని పట్టించుకోలేదని గత నెల సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎస్టీ కాలనీవాసులు త్రాగునీటి సమస్యలు, రోడ్ల సమస్యలు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్ రాయలు దృష్టికి తెచ్చారు. ఎన్నికల కౌం టింగ్ పూర్తయి, ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత బత్యాల చంగల్ రాయలు మంగళ వారం పుల్లంపేట మండలం కూటమి నాయకులతో కలిసి బోటుమీదపల్లి ఎస్టీ కాలనీని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా బత్యాల మాట్లాడుతూ దశలవారీగా బోటుమీదపల్లి ఎస్టీ కాలనీకి త్రాగునీటి సౌకర్యం, రోడ్డు సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చారు.అన్ని విధాలా కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కూటమినేతలు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి వెంకటసుబ్బయ్యయాదవ్, కేతు సుబ్బరామిరెడ్డి, రజనీకాంత్ రెడ్డి, బోటుమీదపల్లి మనోహర్ రెడ్డి, జగదీష్, వెంకటరెడ్డి, సుబ్బ రాయుడు, గోవిందయ్య, రవి, సుబ్రమణ్యం, మహేష్ నాయుడు తదితరులు బత్యాల వెంట పాల్గొన్నారు.

కేంద్ర మంత్రివర్గ కూర్పులో ఏపీకి అన్యాయం

విశాలాంధ్ర –వేంపల్లి: కేంద్ర మంత్రివర్గ కూర్పులో ఆంధ్రప్రదేశ్ కు అన్యాయం జరిగిందని పీసీసీ మీడియా చైర్మన్ తులసి రెడ్డి ఆరోపించారు. ఆయన మాట్లాడుతూ 29 ఎంపీలు ఉన్న మధ్యప్రదేశ్ కు 5 కొలువులు, అలాగే 28 ఎంపీలు కర్ణాటక రాష్ట్రానికి 5, అదేవిధంగా 26 ఎంపీలు ఉన్న గుజరాత్ రాష్ట్రానికి 5, అలాగే 25 మంది ఎంపీలు ఉన్న కర్ణాటక రాష్ట్రానికి ఐదు మంది మంత్రి పదవులను కేటాయించారన్నారు. కానీ 25 మంది ఎంపీలు ఉన్న ఆంధ్రప్రదేశ్ కు కేవలం ముగ్గురికి మాత్రమే కేటాయించారన్నారు. ఇందులో ప్రజలతో ఏమాత్రం సంబంధం లేని పౌర విమానం శాఖ ఎంపీ రామ్మోహన్ నాయుడుకు కేటాయించారని తెలిపారు. ఇది అన్యాయం కాదా అని ఆయన ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదా కోసం కాంగ్రెస్ పార్టీ ముమ్మందు పోరాటం చేస్తుందని, ఈ విషయంలో ఏ మాత్రం తగ్గేదే లేదని తులసి రెడ్డి తేల్చి చెప్పారు

ప్రమాణ స్వీకారానికి వెళ్లిన తెలుగు తమ్ముళ్లు

విశాలాంధ్ర –రామసముద్రం: తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు 12 బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయుచున్న సందర్భంగా రామసముద్రం మండలం నుండి మండల పార్టీ అధ్యక్షుడు గౌని వారి విజయ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తెలుగు తమ్ముళ్లు బయలుదేరి వెళ్లారు. తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు వెళ్లారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు గౌరీ వారి విజయకుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలు ఏకపక్షంగా ఎన్డీఏ కూటమికి అధికారం కట్టబెట్టారని తెలుగుదేశం ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం ధ్యేయంగా పనిచేస్తుందని చెప్పారు. రాష్ట్ర ప్రజల అభీష్టము మేరకు రాష్ట్రంలో పాలన ఉంటుందని చెప్పారు ఎక్కడ కక్షపూరిత పాలన ఉండబోదని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు కృష్ణమూర్తి తెలుగుదేశం నాయకులు ఎల్ శివ, విజయ్ స్వామి, సుబ్రహ్మణ్యం నాయుడు, చిన్న వెంకటరమణ, రమేష్ రెడ్డి, నారేపల్లి శ్రీనివాసులు నాయుడు, శంకర, సోమశేఖర్, లక్ష్మీపతి, జావీద్, చక్రపాణి రెడ్డి ,మంజునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వికలాంగ కుటుంబాలకు నిత్యావసరాల పంపిణీ

విశాలాంధ్ర –పులివెందుల: తెలంగాణలోని సైబరాబాద్ కమిషనర్ గా పనిచేసి, ప్రస్తుతం టిఎస్ ఆర్టిసి మేనేజింగ్ డైరెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న విశ్వనాథ్ చెన్నప్ప సజ్జనార్ తన తల్లిదండ్రుల స్మారకార్థం పులివెందుల పట్టణం పుల్లారెడ్డి ఆసుపత్రి సమీపంలోగల వికలాంగుల కమ్యూనిటీ భవనంలో హెలెన్ కెల్లర్ స్మారకోత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో సంఘమిత్ర సేవా సంస్థ అధ్యక్షులు సిరాజుద్దీన్, సోమశేఖర్ రెడ్డి, పులివెందుల మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజుల్లా తదితరుల చేతుల మీదుగా 30 మంది నిరుపేద వికలాంగుల కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. అంతకు మునుపు అంధ బధిర దివ్యాంగుల ఆశాజ్యోతి హెలెన్ కెల్లర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు ఈసందర్భంగా పులివెందుల పట్టణం రోటరీపురానికి చెందిన వల్లెపు రోజా అనే అంధురాలైన తల్లిదండ్రులు లేని అనాధ విద్యార్థినికి బిఈడి విద్య కొరకు 40 వేల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తానని సోమశేఖర్ రెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, కార్యదర్శి సునీల్, గంగాధర్ రెడ్డి, బషీర్, జగదీష్, రాజు, డేవిడ్ తదితర దివ్యాంగులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

ఏఐటీయూసీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగసుబ్బారెడ్డి

విశాలాంధ్ర–కడప రూరల్ : మంగళవారం ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏపీ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ ఏఐటీయూసీ సమితి ఆధ్వర్యంలో కడప జిల్లా విద్యాశాఖ అధికారి ఆఫీసులో ఏడి కరిముల్లాకి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.నాగసుబ్బారెడ్డి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ వేతనాలు మంజూరు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. గత 22 సంవత్సరాల నుండి ప్రభుత్వ పాఠశాలలో వంట ఏజెన్సీలను నడుపుచున్నారు వీరికి ఇప్పటికీ సరైన గుర్తింపు లేదని, ఇప్పటివరకు పెరిగిన ధరలకు అనుగుణంగా మేస్ ఛార్జీలు పెంచలేదు. చాలీచాలని మెస్చార్జీలతో ఏజెన్సీలను నడపలేకపోతున్నారని వారు అన్నారు. కొత్త ప్రభుత్వం అయినా సమస్యలు పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు. మెనూ ప్రకారం ప్రతి విద్యార్థికి 20/- రూ మెస్ ఛార్జీలు పెంచాలని విజ్ఞప్తి చేశారు. కార్మికులకు కనీస వేతనం 10,000/- రూపాయలు జీతం పెంచాలని, సబ్సిడీ కింద గ్యాస్ ప్రభుత్వమే ఏజెన్సీలకు సరఫరా చేయాలని వంట సామాగ్రిని ప్రభుత్వం వెంటనే సరఫరా చేయాలని వారు కోరారు. కార్మికులకు ఎటువంటి భద్రతా లేని కారణంగా విళ్లకి ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ మధ్యాహ్న భోజనం వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం కడప జిల్లా గౌరవ అధ్యక్షుడు చాంద్ బాషా, జిల్లా కార్యదర్శి సులోచనమ్మ జిల్లా ఉపాధ్యక్షులు మేరీ, జిల్లా నాయకులు శంకరన్న, వెంకట లక్ష్మమ్మ, ఉమాదేవి, సుబ్బారెడ్డి, రత్నం, తదితరులు పాల్గొన్నారు.

ఉప విద్యా శాఖాధికారి తనిఖీ

విశాలాంధ్ర– పీలేరు : నేడు తిరుపతి డివిజన్ ఉప విద్యా శాఖాధికారి శ్రీ కె.బాలాజీ గర్నిమిట్ట నందు గల పార్థ ప్రైవేటు స్కూల్‌ను తనిఖీ చేసి రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించారు. మౌళిక వసతులు పరిశీలించారు.తరగతి గదులలో వసతులు ను పరిశీలించి పాఠశాల యాజమాన్యానికి, ప్రిన్సిపాల్ లకు పలు సూచనలు జారీ చేశారు.అనంతరం మండల విద్యా శాఖ కార్యాలయాన్ని సందర్శించి మండల విద్యాశాఖాధికారులకు, సి.ఆర్.పి లకు పలు సూచనలు తెలియజేసారు.ఎల్లుండి నుండి అనగా జూన్ 13 వ తేదీ నుండి పాఠశాలలు ప్రారంభం అవుతున్నాయి గనుక, అన్ని పాఠశాలలు పరిశుభ్రంగా వుండేలా ప్రధానోపాధ్యాయులు చూసుకునేలా ఆదేశాలివ్వాలని అన్నారు. పాఠ్య పుస్తకాలు ,విద్యార్థులకు అందించే కిట్లు ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చిన వెంటనే అందజేసే విధంగా సిద్ధంగా వుండాలని తెలియజేసారు.పాఠశాలలు ప్రారంభం అయ్యాక తరగతి సంసిద్ధతా కార్యక్రమాలు తప్పక నిర్వహించాలని తెలియజేసారు.అదేవిధంగా మిషన్ లైఫ్ కార్యక్రమాలు షెడ్యూల్ ప్రకారం అన్ని పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు చూడాలని తెలియజేసారు.ఉప విద్యా శాఖాధికారి వెంట కె వి పల్లి మండల విద్యా శాఖాధికారులు పి.రెడ్డి భాషా,, డి. సుబ్రమణ్యం రెడ్డి క్లస్టర్ హెడ్ మాస్టరు వై.వెంకటరమణ, ఉప విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కక్ష సాధింపు పాలనకు స్వస్తి - ప్రజా పాలనకు నాంది

ఏపీలో గొప్ప తీర్పు ఇచ్చిన ప్రజానీకం

నూతన ప్రభుత్వానికి మాజీ మున్సిపల్ చైర్మన్ శుభాకాంక్షలు

విశాలాంధ్ర–మదనపల్లి : ఆంధ్రప్రదేశ్ లో ఐదేళ్లపాటు కక్ష్య సాధింపు పాలన సాగించిన అరాచక ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని.. అదే విధంగా ప్రజా పాలన అందించే ఎన్ డి ఏ కూటమికి అధికారం కట్టబెట్టారని మాజీ మున్సిపల్ చైర్మన్ ముజీబ్ హుస్సేన్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వం అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా మారి.. ప్రశ్నించే వారి గొంతు నొక్కుతూ... కక్ష సాధింపులకు పాల్పడుతూ అణగదొక్కే ప్రయత్నం చేసిందని తెలిపారు. మౌనం పాటించిన ప్రజలు తన ఓటు అనే ఆయుధం తో వైకాపా ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పి ప్రజా సంక్షేమ పాలన అందించే ఎన్డీఏ కూటమి అభ్యర్థులైన తెలుగుదేశం, జనసేన, బిజెపికి తిరుగులేని మెజారిటీతో అధికారం కట్టబెట్టారని స్పష్టం చేశారు. మదనపల్లె ఎమ్మెల్యేగా గెలిచిన షాజహాన్ భాష కు అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడుతున్న చంద్రబాబు నాయుడు కు శుభాకాంక్షలు తెలియజేశారు. కూటమిలో భాగస్వాములుగా ఉన్న జనసేన మరియు బిజెపి అభ్యర్థులకు అభినందనలు తెలియజేశారు. త్రిమూర్తుల ప్రభుత్వముగా అభివర్ణించి ప్రజా సంక్షేమ పాలనతో పాటు అభివృద్ధిని కూడా సాధించాలని ఆకాంక్షించారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర–గుర్రంకొండ: గుర్తుతెలియని వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో అక్కడికక్కడే ద్విచక్ర వాహనదారుడు మృతి చెందిన సంఘటన సోమవారం రాత్రి చోటు చేసుకున్నది .పోలీసుల కథను మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గుర్రంకొండ గాలివీడు రోడ్డు ఏనుగుల చెరువు మీద సంఘసముద్రం గ్రామానికి చెందిన జంసరి రామ గుర్రంకొండ నుంచి సంఘసముద్రంకు వెళుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో రామ 45 సంవత్సరాలు అక్కడికక్కడే మృతి చెందాడు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అక్కడి చేసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి పంచనామ నిమిత్తం వాల్మీకిపురం ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు. పోలీసులకు వివరణ కోరగా విచారణ చేపట్టామని త్వరలోనే వాస్తవాలను చూస్తామన్నారు.

ఎఫ్‌పి ఓ కోసం వెబ్సైట్ రూపకల్పన

విశాలాంధ్ర–పీలేరు : పీలేరు రైతు ఉత్పత్తిదారుల సంఘం కోసం స్థానిక సీఎన్ఆర్ డిగ్రీ తృతీయ ఏడాది విద్యార్థులు వెబ్సైట్ రూపకల్పన చేశారు. ఏపీ మాస్ ఆధ్వర్యంలో 2018 నుంచి పీలేరు రైతు ఉత్పత్తి దారుల సంఘం నడుస్తోంది. ఈ సంఘం ద్వారా పీలేరు కె.వి పల్లి మండలాలకు చెందిన రైతులు సభ్యులుగా ఉన్నారు. వారందరూ ఇప్పటికే తమ ఉత్పత్తులను సంఘం ద్వారా విక్రయించుకుంటున్నారు. విక్రయాలలో మరింత అభివృద్ధి సాధించేందుకు వాడికోసం ప్రత్యేక వెబ్సైట్ ఉంటే బాగుంటుందన్న ఆలోచనతో పీలేరు కు చెందిన ప్రముఖ ప్రకృతి వ్యవసాయ నిపుణుడు బోధిషా వలి స్థానిక సీఎంఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థుల ద్వారా వెబ్సైట్ తయారు చేయించారు. వెబ్సైట్ తయారీకి ప్రత్యేక నింపులు ఉన్నప్పటికీ విద్యార్థులకు రైతు సాధక బాదాలపై అవగాహన కల్పించాలని లక్ష్యంతో విద్యార్థులను ఎంచుకున్నారు. దీంతో సిఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ ఎంపీసీఎస్ తృతీయ ఏడాది చదువుతున్న మహేష్, జయసింహ, గణేష్, హేమంత్ ,హరిప్రసాద్, వెంకటేష్ ,వెంకటేశ్వర, అయాన్ జట్టుగా ఏర్పడి దాదాపు 20 రోజులు శ్రమించి పీలేరు ఎఫ్ పి ఓ డాట్ ఓఆర్జి పేరుతో ప్రత్యేక వెబ్సైట్ తయారు చేశారు. తాము

తయారుచేసిన వెబ్సైట్ విశేషాలు దానిని ఉపయోగించుకునే విధానం ఆన్లైన్లో క్రేవిక్రయాలు సాగించే విధానాలను మంగళవారం సిఎన్ఆర్ కాలేజీలో రైతులకు వివరించారు. పలువురు రైతులు మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుకొచ్చుకుంటే లాభదాయక ఉపయోగాలు ఉంటాయన్న పలువురు అధికారుల సూచనల మేరకు వెబ్సైట్ తయారీకి పూనుకున్నామని దానిలో తమకు సహకరించిన సిఎన్ఆర్ విద్యార్థులు కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ మాస్ డైరెక్టర్ వినాయక్ రెడ్డి ప్రాజెక్ట్ మేనేజర్ డాక్టర్ భార్గవి సిఈఓ ప్రత్యూష డైరెక్టర్లు శ్రీనివాసులురెడ్డి శ్రీదేవి రెడ్డమ్మ తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై పోలీసులు దాడి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:రాయచోటి నియోజకవర్గంలోని సిబ్యాల రోడ్డు మార్గంలో గల గంగోత్రి వాటర్ ప్లాంట్ వెనుక వైపు పేకాట ఆడుతున్నారని పోలీసులకు సమాచారం అందింది. రాయచోటి అర్బన౨ సిఐ సుధాకర్ రెడ్డి ఆదేశాల మేరకు ఎస్సై భక్తవత్సలం మరియు సిబ్బంది మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఎనిమిది మంది పట్టుబడగా వారి వద్ద లభించిన 21,000 రూపాయల నగదును సీజ్ చేసి కేసు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రామచంద్ర,జగన్ లు పాల్గొన్నారు.

అన్ని దానాలలో అన్నదానం గొప్పది

విశాలాంధ్ర- రామాపురం : అన్ని దానాల్లో అన్నదానం మహా గొప్పదని మహాభారత యజ్ఞం కమిటీ ధర్మకర్త ఎం రమేష్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ని రామాపురంలో గత మూడు రోజుల పాటు జరిగే మహాభారత యజ్ఞం కార్యక్రమంలో మంగళవారం పగలు నాట్య మయూరి పి కౌసల్య భీష్మ విజయం. రాత్రి సమయంలో కృష్ణ లీలలు. డ్రామా ద్వారా ప్రజలకు తెలియజేస్తారు. మహాభారత యజ్ఞము వచ్చే భక్తులందరికీ అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ రెడ్డి ఇచ్చిన ఉచిత అన్నదాన కార్యక్రమము చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దూరప్రాంతాల నుంచి వచ్చిన భక్తులందరికీ ఎలాంటి అసౌకిరాలు లేకుండా చూడడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. ఉచిత అన్నదాన కార్యక్రమానికి దాతలు ముందుకు వస్తున్నారు. ఈ కార్యక్రమంలో రవికుమార్ రెడ్డి. జగన్మోహన్ రెడ్డి .ప్రసాద్ రెడ్డి. దామోదర్ నాయుడు.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మాతృత్వ సురక్షిత కార్యక్రమం పై అవగాహన

విశాలాంధ్ర - తొండూరు: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ప్రధాన మంత్రి మాతృత్వ సురక్షిత అభియాన్ కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆరిపుల్లా గర్భవతులకు గర్భస్థ పరీక్షలు,రక్తపోటు,మధుమేహం పరీక్షలు, రక్తహీనత కల్గిన వారికి ఐరన్ సుక్రోజ్ , ఐరన్ మాత్రలు ఆనందించారు. అలాగే మధ్యానం నుండి ఆశా డే కార్యక్రమం కూడా జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ గర్భవతులకు ప్రధాన మంత్రి మాతృత్వ వందన యోజన ఆర్థిక ప్రయోజనాలు అందించాలన్నారు. పెద్దలకు ఇచ్చే బి.సి.జి వ్యాక్సిన్ 18 సంవత్సరాల వయస్సు పై బడిన వారికి మధుమేహం.పొగ త్రాగే అలవాటున్న వారికి , బరువు తక్కువ ఉన్నవారికి 60 సం ల పై బడిన వారికి వంద శాతం వ్యాక్సిన్ ఇవ్వాలని అన్నారు. వర్షాకాలం మొదలవుతుండటం వలన నీటి నిల్వలు,లార్వా పెరుగుదల కాకుండా అవగాహన కల్గించి మలేరియా, డెంగ్యూ ,చికెన్ గునియా జ్వరాలు రాకుండా నివారించాలని తెలిపారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు ఈ కార్య క్రమంలో కమ్యూనిటీ ఆరోగ్య అధికారిని రమణమ్మ, హెల్త్ ఎడ్యుకేటర్ మల్లయ్య, సూపర్వైజర్ శశికళ, ఆరోగ్య సిబ్బంది. ఆశాలు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే కాన్పులు: డిఎంఅండ్‌హెచ్ఓ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ప్రైవేటు ఆసుపత్రుల్లో కాకుండా సాధ్యమైనంత వరకు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే (పీహెచ్‌సీలు) కాన్పులు జరిగేటట్లు చూడాలని జిల్లా వైద్యాధికారి నాగరాజు, డిప్యూటీ వైద్యాధికారి శాంతికళ సూచించారు. స్థానిక ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలల్లో మంగళవారం ఆశాకార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హై రిచ్ కేసులైతే జిల్లా ఆసుపత్రికి రెఫర్ చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని వసతులు ఉన్న నేపథ్యంలో సాధారణ కాన్పులు ఇక్కడే జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు జ్యోత్స్న, ప్రియాంక, శ్రీనాథ్‌రెడ్డి, సబ్ యూనిట్ అధికారి లక్షుమయ్య, సూపర్‌వైజర్ ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును కలిసిన రాయచోటి ఎమ్మెల్యే మండిపల్లి

- చారిత్రాత్మక విజయం అందుకున్న బాబుకు శుభాకాంక్షలు తెలియజేసిన మండిపల్లి
- రాయచోటిలో గెలుపొందిన మండిపల్లికు శుభాకాంక్షలు తెలిపిన చంద్రబాబు
- రాయచోటి అభివృద్ధికి సహకారం అందించాలని బాబును కోరిన మండిపల్లి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాష్ట్రంలో మునుపెన్నడూ లేని విధంగా అత్యధిక సీట్లతో చారిత్రాత్మక విజయం సాధించి బుధవారం రోజు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చెయ్యబోతున్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును సోమవారం రోజు రాత్రి ఉండవల్లి లోని ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలను రాయచోటి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఆయన కుమారుడు నిశ్చల్ నాగిరెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా మండిపల్లి మాట్లాడుతూ రాయచోటి అభివృద్ధి కోసం సహాయ సహకారాలు అందించాలని, అలాగే మున్సిపాలిటీలో డ్రైనేజీ కాలవలు,రోడ్లు,మౌలిక సదుపాయాలు అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలని కోరారు. అంతేకాకుండా రాయచోటిలో అత్యధికంగా ఉన్న ముస్లిం మైనారిటీల కోసం తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నిర్మించిన షాదీ ఖానా శిధిలావస్థకు చేరుకుందని, దానిని మరమ్మత్తులు చేయించి వాడుకలోకి తీసుకురావాల కోరారు. మైనారిటీలు ఎక్కువగా ఉండే రాయచోటి కొత్తపల్లిలో సరైన మౌలిక సదుపాయాలు లేక ప్రజలు త్రీవర ఇబ్బందులకు గురవుతున్నారని వాటి అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులను కేటాయించాలని కోరారు.బాబు గారు బదిలిస్తూ 20 సంవత్సరాల తర్వాత రాయచోటిలో తెలుగుదేశం పార్టీ గెలుపొంది సత్తా చాటామని రాబోయే రోజుల్లో రాయచోటి అభివృద్ధి కోసం పూర్తిస్థాయి సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు.

కేజీబీవీ టీచర్ల అందరి సర్వీసు పునరుద్ధించాలి

ఎస్‌టిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుపాకుల మురళి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో పనిచేస్తున్న అందరి ఉపాధ్యాయునుల ఒప్పంద సర్వీస్ పునరుద్ధించాలని ఎస్ టి ఎఫ్ వైస్ ప్రెసిడెంట్ తుఫాన్ మురళి ప్రభుత్వాన్ని కోరారు. ఎస్ టి ఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన జిల్లా కార్యదర్శిల సమావేశంలో ఆయన మాట్లాడుతూతాజాగా కేజిబివి ఉపాధ్యాయుల సర్వీస్ పొడిగింపు పై 35% పనితీరు ఉంటేనే ఒప్పందం పునరుద్ధన జరుగుతుందని ప్రాజెక్ట్ డైరెక్టర్ గారు ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థుల ప్రవేశాలు, 10వ తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు లలో విద్యార్థులకు వచ్చిన మార్కులు, ఆరవ తరగతి ప్రవేశాలు, ఉపాధ్యాయుని సెలవులు, విధులకు ఆలస్యంగా రావడం, శిక్షణకు హాజరు కావడం, అవార్డులు పొందడం, స్థానిక నివాసం, శిక్షణకు హాజరు కావడం , క్రమ శిక్షణచర్యలు కలిపి 100 మార్కులు గాను 35% మార్కులు రావాలని నిబంధన తీసుకొచ్చారు. ఎటువంటి నిబంధన లేకుండా పనితీరు ఆధారంగా బోధన సిబ్బంది సర్వీస్ ను పునరుద్ధించాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు తుపాకులు మురళి ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా 2006 సంవత్సరం నుంచి పనిచేస్తున్న సి ఆర్ టి లకు రెగ్యులరైజేషన్ చేయవలసిందిగా కోరారు. కనీసం వారి సర్వీసులు ఎం టి ఎస్(మినిమం టైం స్కేల్) విధానంలో శాలరీ ఇవ్వవలసిందిగా కోరారు. ఎం టి ఎస్ కు సంబంధించి ముందు జీవోలు ప్రభుత్వం ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు అమలు కాలేదు. దయచేసి కేజీబీవీ టీచర్లకు ఎం టి ఎస్ అమలు చేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆవుల శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రామచంద్ర, జిల్లా కార్యదర్శి శ్రీరాములు, చంద్రశేఖర్ ,కొప్పూరి నాగరాజు, అబ్దుల్ సలాం తదితరులు పాల్గొన్నారు.

శ్రీ అంకాలమ్మ తల్లి పూజా కార్యక్రమాలకు

లక్ష రూపాయలు విరాళం

ఎన్నికల వాగ్దానం అమలు

విశాలాంధ్ర-సిద్దవటం : మాధవరం-1 గ్రామ పంచాయతీలోని యస్.కె.ఆర్ నగర్ హరిజనవాడలో వెలసిన జగజ్జనని శ్రీ అంకాలమ్మ తిరుణాల ఈనెల 13వ తేదీ నుండి 16వ తేదీ వరకు నిర్వహిస్తున్న సందర్భంగా జనసేన రాజంపేట నియోజకవర్గం నాయకులు అతికారి క్రిష్ణ అమ్మవారి పూజా కార్యక్రమాలకు లక్ష రూపాయల విరాళంగా అందజేసినారు. ఈ మ్నొత్తాన్ని సోమవారం సాయంత్రం స్దానిక నాయకులు రాష్ట్ర వాణిజ్య విభాగపు కార్యదర్శిగంజి సుబ్బరాయుడు, మాసా బాలక్రిష్ణ, పార్లమెంట్ వాణిజ్య అధికార ప్రతినిధి చలపాటి చంద్ర చేతుల మీదుగా ఆలయ కమిటీ సభ్యులకు అందచేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో అతికారి క్రిష్ణ మాకు ఇచ్చిన మాట ప్రకారం ఆయన మా ఇలవేల్పు అంకాలమ్మ తల్లి పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించుకోమని లక్ష రూపాయలు పంపించి నందుకు సంతోష వ్యక్తం చేస్తున్నామని ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీలోని పెద్దలు మహిళలు, యువతతో పాటు తెలుగుదేశం జనసేన రాష్ట్ర చేనేత వికాస, కార్యదర్శి రామయ్య, బూత్ కమిటీ కన్వీనర్ శ్రీకాంత్ కేశవులు, సాయి, సుబ్బరాయుడు, ఆంజనేయులు, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సమన్వయి

జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - వేంపల్లి: వేంపల్లి లో టిడిపి నాయకులు పిపి చిన్న రాయుడు, రాధమ్మల మనుమరాలు సమన్వయి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆశీర్వాదించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు డాక్టర్ డివి సుబ్బారెడ్డి, అమర్ తదితరులు పాల్గొన్నారు.

సాయుధ బలగాలతో కలిసి పోలీసు కవాతు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : జిల్లాలోని పలు గ్రామాలలో కేంద్ర సాయుధబలగాలుస్థానిక పోలీస్ అధికారులు సిబ్బందితో కలిసి పోలీసు కవాతు నిర్వహణ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జరిగింది. శాంతిభద్రతలు పరిరక్షణే ధ్యేయంగా సమస్యాత్మక ప్రాంతాలలో ప్రధాన రహదారులు, కూడళ్లలో కొనసాగుతున్న నెల్లూరు పోలీసుల ఫ్లాగ్ మార్చ్. డి.ఎస్.పి పర్యవేక్షణలో, సీఐ సమక్షంలో సమస్యాత్మక ప్రాంతాల్లో కేంద్ర సాయుధ బలగాలతో కవాతు ఎన్నికల కౌంటింగ్ తర్వాత కూడా గ్రామాల్లో హింసకు తావులేకుండా ముందు జాగ్రత్తలు. తీసుకోడు జరిగింది ప్రజలు చట్టవ్యతిరేక కార్యకలాపాలు, అల్లర్లు, వివాదాలకు దూరంగా ఉండండి. అల్లరు, ఘర్షణ, వివాదాలకు దూరంగా ఉండాలి. స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజలందరూ జీవించాలి.అనిఅవగాహన కల్పిస్తున్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీచేసిన లెప్రసీ అధికారి

విశాలాంధ్ర-చీటగుంట : బోగోలు మండలం కోవూరు పల్లి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా క్షయ కుష్ఠు నియంత్రణ అధికారి డాక్టర్ ఖాజావలి తనిఖీ చేశాడు మండలంలో జరుగుతున్న అడల్ట్ బి సి జి టీకాల పంపిణీ రికార్డుల నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించి వైద్యాధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశాడు అనంతరం ల్యాబ్ లో నిర్వహిస్తున్న వైద్య పరీక్షల వివరాలు అడిగి తెలుసుకున్నాడు పై కార్యక్రమంలో వైద్యాధికారులు జిహారిక ప్రవీణ్ కుమార్ రాజశేఖర్ వైద్య పర్యవేక్షకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కోవూరుపల్లిలో ఘనంగా గ్రామదేవత పోలేరమ్మకు పొంగళ్ళు

విశాలాంధ్ర-చీటగుంట : బోగోలు మండలం కోవూరు పల్లి లో వేంచేసియున్న గ్రామ దేవత పోలేరమ్మకు మంగళవారం పొంగళ్ల కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది ఏటా నిర్వహించే గ్రామ దేవతల జాతర్లలో భాగంగా ఆదివారం కనకదుర్గమ్మకు మంగళవారం పోలేరమ్మకు జాతర జరిపించి మొక్కులు తీర్చుకున్నారు గ్రామం మీదకు ఎలాంటి తెగుళ్లు రాకుండా సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలు సుఖ సంతోషాలతో గ్రామ ప్రజలు వర్ధిల్లాలని స్థానిక ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు అమ్మవారికి నైవేద్యం సమర్పించారు అనంతరం విద్యుత్ దీప అలంకరణతో శోభాయ మానంగా అలంకరించిన అమ్మవారి దేవస్థానం ఆవరణలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

యువత అన్ని రంగాల్లో ముందునడవాలి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : యువత అన్ని రంగాల్లో ముందున్నారని పెద్దల్ని గౌరవించడం లో కూడా యువత .మంచి సాంప్రదాయాన్ని పాటించే వారు కూడా ఉన్నారని వారిపై ఎలాంటి అపోహలు ఉండరాదని గానగంధర్వ పాటూరి శ్రీనివాసు లు అన్నారు. మంగళవారం నర్తకి సెంటర్లో కేత అంకుల్ మెమోరియల్ ట్రస్ట్ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రంగాలు కలుషితమైనట్లు యువత కొంత పెడదారిలో వెళుతున్నదని వాస్తవమైన అందులో కూడా కొంతమంది యువతి యువకులు అన్ని రంగాల్లో ముందుకు వెళుతూ పెద్దల ముందు మర్యాదగా వ్యవహరించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు.. ఈ సందర్భంగా ఔత్సాహిక కళాకారుడు అబ్దుల్ని ఘనంగా సత్కరించారు .అబ్దుల్ గాయకుడిగా నటుడిగా రచయితగా యాంకర్ గా వివిధ రంగాల్లో సేవలందిస్తున్నారని ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కేత అంకుల్ మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షుడు కేత సుబ్బారావు టీవీ నటుడు దర్శకుడు సింగంశెట్టి మురళీమోహన్రావు నెల్లూరు జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు జయప్రకాష్ సంకీర్తన కళా సమితి వ్యవస్థాపకుడు ప్రసాద్ బాబు గౌతమ బుద్ధ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అరవరాయప్ప ,మస్తానుప్రశంసించారు.

ప్రైవేటు పాఠశాలల తనిఖీ

విశాలాంధ్ర-ఉదయగిరి : స్థానిక పట్టణంలోని ప్రైవేటు పాఠశాలలను మండల విద్యాశాఖ అధికారి 1 శ్రీ షేక్ మస్తాన్ వలి ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వి బాలకేశవులు శివరామి రెడ్డి కలిసి మంగళవారం తనిఖీ చేశారు ఈ సందర్భంగా ప్రైవేటు పాఠశాలల లోని మౌలిక వసతులను, బోధనా సిబ్బంది అర్హతలను, పాఠశాలల వాహనాలకు రిజిస్ట్రేషన్ ఫిట్నెస్ సర్టిఫికెట్లు, పాఠశాల యొక్క అన్ని రికార్డులను తనిఖీ చేస్తూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం సిలబస్ పాఠ్యపుస్తకాలను బోధించాలని ప్రతి పాఠశాల ప్రభుత్వ నిబంధనల ప్రకారమే అమలు చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఐ ఎస్ అలీమ్ పాల్గొన్నారు

ఆశ వర్కర్లతో సమీక్ష సమావేశం

విశాలాంధ్ర-ఉదయగిరి : మండలంలోని ఆశ వర్కులతో గండిపాలెం పిహెచ్ సి వైద్యాధికారిణి డాక్టర్ శివకల్పన కోరారు. మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూప్రభుత్వ ఆదేశాలు పాటిస్తూ, జిల్లా ఉన్నతాధికారులు అమలు చేసిన ఆదేశాలను నిక్కచ్చిగా పాటించాలని ఆమె కోరారు.వివిధ రోగాల పారిన పడిన వయోవృద్ధులు, వితంతువులు,చిన్నారులకువ్యాధి నిరోధిక టీకాలు అందించాలని కోరారు. గ్రామాలలో ప్రతిరోజు గర్భవతులు బాలింతలకు వైద్య పరీక్షలు నిర్వహించాల న్నారు. కాన్పులు కచ్చితంగా ప్రభుత్వ వైద్యశాలలోనే జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో దండుపాలెం వైద్య సిబ్బంది కె వెంకటసుబ్బయ్య,చెన్నయ్య, అంకమ్మ, ఏఎన్ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు,

క్రీడాకారులకు సమర్ధుస్తుల పంపిణీ

విశాలాంధ్ర-చీటగుంట : చీటగుంట రైల్వే క్రీడా మైదానంలో ఫుట్బాల్ క్రీడలో శిక్షణపూర్తి చేసుకున్న జూనియర్ క్రీడాకారులకు మంగళవారం బి ఎన్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కావలి మాజీ ఏ ఎం సి చైర్మన్ దేవరాల సుబ్రహ్మణ్యం సమ దుస్తులు పంపిణీ చేశాడు ప్రతి ఏటా క్రీడాకారులకు ఉచిత శిక్షణ ఇస్తున్న సీనియర్ ఫుట్బాల్ క్రీడాకారుడు నవీద్ ను ఆయన అభినందించాడు పై కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు స్పర్జన్ రాజు వాకర్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

ప్రజలు మార్పు కోరుకున్నారు :బిజెపి నేత



విశాలాంధ్ర -మనుబోలు : 2024 సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు మార్పు కోరుకున్నారని మండల బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి చిన్న పేర్కొన్నారు గత ప్రభుత్వంలో ఎన్నో సంక్షేమ పథకాలు అందిన ప్రజలు మాత్రం రాష్ట్రంలో మార్పును కోరుకున్నారని ఆయన అన్నారు టిడిపి ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకోవడం శుభ పరిణామమన్నారు నారా చంద్రబాబు నాయుడు నేడు ప్రమాణ స్వీకారానికి శుభాకాంక్షలు తెలిపారు తెలుగుదేశం బిజెపి జనసేన నాయకులు కార్యకర్తల తో మనుబోలు మండలంలో మెజార్టీ సాధ్యమైందని తెలిపారు ముఖ్యంగా యువత కూటమికి అండగా నిలిచిందని పేర్కొన్నారు రాబోయే రోజుల్లో ప్రజలకు అన్ని విధాలా అందుబాటులో ఉండి టిడిపి జనసేన బిజెపి నాయకులు ముందుకు సాగడం జరుగుతుందని తెలిపారు అదేవిధంగా బీసీల అభ్యున్నతికి పాటుపడతామని తెలిపారు సార్వత్రిక ఎన్నికల్లో కూటమి వైపు నిలిచిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

అమరావతికి తరలిన నేతలు

విశాలాంధ్ర -మైలవరం : రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు నేడు ప్రమాణ స్వీకారం చేయనున్న నేపథ్యంలో మండలానికి చెందిన రాష్ట్ర టీడీపి నేతలు సూర్యాపేద్దిరాజు యాదవ్, కొండయ్య యాదవ్, మండల క్లస్టర్ ఇంచార్జి రాజారెడ్డి, వద్దిరాల మాజీ ఎంపిటిసి నరసింహులు యాదవ్, దోడియం రవీంద్రనాథ్ రెడ్డి, వడ్డీకాసులు, భాస్కర్ రెడ్డి, పాపిరెడ్డి, నిలికంఠ రెడ్డి, ఉపేంద్రనాత్ రెడ్డి, గురువయ్య యాదవ్, లక్షన్న, అల్లం రాజు గంగాధర్ యాదవ్, చిన్నరాజు బాలహుస్సేన్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి మొదలగు నేతలు వాహనాలలో బయలుదేరి వెళ్లినట్టు టీడీపీ నేతలు తెలిపారు.

కూటమి సమావేశంలో ఆది, చైతన్య

విశాలాంధ్ర-యర్రగుంట్ల : విజయవాడలోని ఎ కన్వెన్షన్‌లో మంగళవారం జరిగిన ఎన్డీఏ శాసనసభాపక్ష సమావేశంలో జమ్మలమడుగు, కమలాపురం, ప్రొద్దుటూరు, మైదుకూరు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి, పుత్తా చైతన్యరెడ్డి, నంద్యాల వరదరాజులరెడ్డి, పుట్టా సుధాకర్‌యాదవ్‌తో పాటు జిల్లాకు చెందిన ఇతర కూటమి ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్డీఏ శాసనసభా పక్ష నేతగా చంద్రబాబు నాయుడుని ఏకగ్రీవంగా ప్రకటించగానే జిల్లాకు చెందిన కూటమి పార్టీల శాసనసభ్యులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

ఏపీఎన్ఆర్టిఎస్ డైరెక్టర్ ఇలియాస్ బి.హెచ్ రాజీనామా

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : గత 28 సం: ల నుంచి గల్ఫ్ సమస్యల పరిష్కారం కొరకు అను నిత్యం పని చేస్తూ వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ తరపున కువైట్ కన్వీనర్ గా గల్ఫ్ కన్వీనర్ గా పనిచేస్తూ 2019 లో వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ తరపున ఎపిఎన్ఆర్టిఎస్ డైరెక్టర్ గా నియమితులైనారు ప్రభుత్వం తరపున గల్ఫ్ సమస్యలను, రాష్ట్రంలో పాస్ పోర్ట్ రేనివ్యూల్ పోలీస్ క్లిరియన్స్ విషయంలో ఆలస్యం కాకుండా ఎపిఎన్ఆర్టిఎస్ మాజీ చైర్మన్ మేడపాటి వెంకట్ తో కలిసి ఆ సమస్యలను పరిష్కరించడంలో సఫలీకృతులయ్యాను. అంతే కాక చైర్మన్ తో కలిసి గల్ఫ్ ప్రవాసాంధ్రులు ఎక్కువ ఉన్న నియోజక వర్గాల్లో గల్ఫ్ పోయే వారు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవర్నెస్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇలి యాస్ మాట్లాడుతూ గత 4 సం: ల నుండి ఎపిఎన్ఆర్టిఎస్ డైరెక్టర్ పనిచేస్తూ గల్ఫ్ సమస్యలు ఎపిఎన్ఆర్టిఎస్ చైర్మన్, స్టాఫ్ మరియు గల్ఫ్ లో ఉన్న ఎపిఎన్ఆర్టిఎస్ రీజినల్ కో ఆర్డినేటర్స్ సహాయసహకారాల తో ఎన్నో సమస్యలను పరిష్కరించడం జరిగింది నాతో అండగా నిలబడి సహక రించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ కరోనా విపత్కర పరిస్థితుల్లో వివిధ దేశాల నుంచి రాష్ట్రా నికి వచ్చిన 55 వేల మందికి ఉచితంగా అన్ని వసతులు కల్పించిన వై.యస్. జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వాన్ని ఒక ఎన్ఆర్ఐ గా జీవితంలో మరిచిపోలేనని భవిష్యత్తులో వైకా పా ఎన్ఆర్ఐ గ్లోబల్ కన్వీనర్ మేడపాటి వెంకట్ గారి తో గల్ఫ్ వైకాపా కన్వీనర్లు సభ్యులతో కలిసి గల్ఫ్ సమస్యలను పరిష్కరిస్తూ పార్టీ అభ్యున్నతికి పాటు పడతామని పార్టీ పెద్దలు మరియు ముఖ్యంగా కడప, రాజంపేట పార్లమెంట్ సభ్యులు వై.యస్. అవినాష్ రెడ్డి, పి. మిథున్ రెడ్డి సహకా రంతో గల్ఫ్ సమస్యల కొరకు పని చేస్తానని తెలిపారు.

కార్మికుల సమస్యలను..
ప్రభుత్వం పరిష్కరించాలి

ఏఐటియుసి ఆధ్వర్యంలో జరగబోయే జిల్లా క్లాసులను బద్వేలులో జయప్రదం చెయ్యండి

విశాలాంధ్ర- బద్వేలు : ఏఐటియుసి బద్వేల్ ఏరియా సమితి ఆధ్వర్యంలో అన్ని సంఘాల కార్మిక నాయకులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ నాగ సుబ్బారెడ్డి హాజరయ్యారు వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన ప్రభుత్వం కార్మికులకు న్యాయం జరిగేలాగా పనిచేయాలని వారు అన్నారు. భవన నిర్మాణ కార్మికులు ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం 2006 సంవత్సరంలో సంక్షేమ బోర్డు ప్రారంభమై 2019 తరువాత గత ప్రభుత్వం సంక్షేమ బోర్డులు నిర్వీర్యం చేయడం జరిగింది ఆంధ్రప్రదేశ్లో కూటమి తరపున మేనిఫెస్టోలో భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరిస్తామని పెట్టడం జరిగినందున రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లేబర్ డిపార్టుమెంటులో సంక్షేమ కార్డులు పొందిన 22 లక్షల మంది కార్మికులే కాకుండా కార్డులు పొందని కార్మికులు సుమారు 30 లక్షల మంది విరసి 50 లక్షల మంది వున్నారు. వారికి న్యాయం చేయాలి,గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన క్లాప్ మిత్ర ఏ జెన్సీ పై విచారణ చేయాలని ఆ ఏజెన్సీ రద్దు చేసి కార్మికులు పర్మినెంట్ చేయాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం యివ్వాలని స్వచ్ఛభారత్ లో పనిచేస్తున్న కార్మికులకు కనీసం రెండు సంవత్సరాల పైబడి పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే ఇచ్చేలాగా కొత్త ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ లో పనిచేస్తున్న కార్మికులందరినీ పర్మినెంట్ చేసి కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలి ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి, వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు వీరశేఖర్ ఏఐటియుసి జిల్లా కార్యదర్శి పిడుగు మస్తాన్ ఏఐటియుసి ఏరియా ప్రధాన కార్యదర్శి పివి రమణ ఏఐటియుసి పట్టణ ప్రధాన కార్యదర్శి ఇర్ల నాగేష్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మల్లికార్జున ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య సీనియర్ నాయకులు జేవి రమణ వైవి రమణ మినీ లారీ యూనియన్ కార్యదర్శి రవీంద్ర సుమో వర్కర్స్ యూనియన్ నాయకులు తంబి నాసర్ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ముక్కా రూపానందరెడ్డి కుటుంబ సభ్యులను అభినందించిన చంద్రబాబు, లోకేష్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నివాసంలో మంగళవారం ముక్కా రూపానందరెడ్డి, కుటుంబ సభ్యులు, ఎమ్మెల్యే అభ్యర్థి ఆరవ శ్రీధర్, బత్తిన వేణుగోపాల్ రెడ్డి తదితరులు కలిసి శాలువా కప్పి పూలమాలవేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో, మరియు ఓటింగ్ రోజున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అరాచకాలను, దౌర్జన్యాలను ఎదుర్కొని విజయాన్ని సాధించిన రైల్వేకోడూరు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డిని, సతీమణి వరలక్ష్మిని, తనయులు సాయివికాస్ రెడ్డి, విశాల్ రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థి ఆరవ శ్రీధర్‌ను, బత్తిన వేణుగోపాల్ రెడ్డిని స్వర్ణాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, సతీమణి భువనేశ్వరి, తనయుడు నారా లోకేష్ అభినందించారు. కురుక్షేత్ర సంగ్రామంలో కూటమికి అండగా నిలబడి నిజాయితీగా కష్టపడి పనిచేసి అద్భుత ఫలితాలు సాధించారు. మీ కష్టం వృదా కాదని పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని భుజం తట్టి భరోసా ఇచ్చారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని లింగాలదిన్నె పల్లె సమీపంలో ఉన్న జాతీయ ప్రధాన రహదారి తెలుగు గంగ బ్రిడ్జి వద్ద టూ వీలర్ బైక్‌పై వెలుతున్న యువకులు నారాయణ నర్సింహులు అనే వ్యక్తులు టిప్పర్ ఢీ కొట్టడంతో కిందపడి తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు గమనించి స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో హుటాహుటీనా అక్కడికి చేరుకొని వివరాలను సేకరించి వారిని 108 ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. టిప్పర్ ను పోలీస్టేషన్‌కు తరలించి విచారణ చేపట్టారు. వివరాల మేరకు పోరుమామిళ్ల మండలం టేకూరుపేట గ్రామానికి చెందిన వ్యక్తులుగా గుర్తించారు.

మలేరియా వ్యతిరేక మాసోత్సవం ర్యాలీ

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మలేరియా వ్యతిరేక మాసోత్సవం సంధర్భంగా మండల కేంద్రమైన బ్రహ్మంగారి మఠంలో స్థానిక సిబ్బంది ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సంధర్భంగా డాక్టర్ సంపత్‌కుమార్ మాట్లాడుతూ ఈనెల 1వ తేది నుండి 30వ తేది వరకు మలేరియా వారోత్సవాలు జరుగుతున్నాయన్నారు. ఈ మలేరియా వ్యాధి రాకుండా ఉండాలంటే మనము ఖచ్చితంగా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, మన ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని అలాగే నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, దోమతెరలు వాడి దోమల బారి నుండి కాపాడుకోవాలని ఆయన తెలిపారు. అనంతరం సూపర్‌వైజర్ పుష్పరాజు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్త ఆరోగ్య సమతుల్య సాధనకై మలేరియా వ్యతిరేక పోరాటాన్ని వేగవంతం చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. అసలు మొదట గ్రామాలలో దోమలు పుట్టకుండా చూసుకోవాలని చెప్పారు. దోమలు పుట్టకూడదు కుట్టకూడదు అనే నినాదంతో మనం ముందుకు సాగాలన్నారు. అలాగే మంగళవారం ప్రధాన మంత్రి సురక్ష అభయాన్ కార్యక్రమాన్ని స్థాణిక డాక్టర్ సంపత్‌కుమార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ ఎల్.వి రమణమ్మ, హెల్త్ అసిస్టెంట్ మాధవినాయుడు, ఎల్‌వి రమణ, ఏంఎల్‌హెచ్‌పీలు, రక్తపరీక్ష అధికారి రమణకుమార్, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

శాసనసభా పక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మంగళవారం విజయవాడ నందు జరిగిన ఎన్డీఏ శాసనసభా పక్ష సమావేశంలో ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పాల్గొన్నారు. అనంతరం శాసన సభ పక్ష నేతగా ముఖ్యమంత్రి చంద్రబాబును ఎన్డీఏ ఎమ్మెల్యేలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం కడప జిల్లా ఎమ్మెల్యేలను కలిసి ముచ్చటించారు.



విశాలాంధ్రకు 72వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
సమాజంలో అట్టడుగు వర్గాలకు అండగా నిలుస్తూ..
ప్రజాసమస్యలను తనదైన శైలిలో ప్రచురిస్తూ.. ముందుకు
దూసుకెళ్తున్న విశాలాంధ్ర దినపత్రికకు, యాజమాన్యానికి,
సిబ్బందికి, పాత్రికేయులకు, 71వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
యర్రగుంట్ల మండల అధికారులు, ప్రజలు